అల్లంత దూరాన ఆ తారక కళ్ళెదుట నిలిచింది ఈ తీరుగ

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా.... గుండెల్లో కొలువుండగా...

భూమి కనలేదు ఇన్నాళ్ళుగా ఈమె లా వున్నా ఏ పోలిక

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా....గుండెల్లో కొలువుండగా...

అల్లంత దూరాన ఆ తారక కళ్ళెదుట నిలిచింది ఈ తీరుగ

కన్యాదానంగా ఈ సంపద చేపట్టే ఆ వరుడు శ్రీ హరి కాడా

పొందలనుకున్నా పొందే వీలుందా అందరికీ అందనిది ఈ సుందరి నీడ

ఇందరి చేతులు పంచిన మమత పచగా పెంచిన పూలతో నిత్యం విరిసీ నందనమవదా

అందానికే అందమనిపించగా దిగి వచ్చేనో ఏమో దివి కనుక

అరుదైన చిన్నారిగా కోవెల్లో దేవేరిగా....గుండెల్లో కొలువుండగా...

తన వయ్యారంతో ఈ చిన్నది లాగిందో ఎందరిని నిలబడనీక

ఎన్నో ఒంపుల్లో పొంగే ఈ నది తనే మదిని ముంచిందో ఎవరికీ ఎరుక

తొలి పరిచయమొక తియ్యని కలగా నిలిపిన హృదయమే సాక్షి గా

ప్రతి జ్ఞాపకం దీవించగా చెలి జీవితం వెలిగించగా...

అల్లంత దూరాన ఆ తారక కళ్ళెదుట నిలిచింది ఈ తీరుగ



www.telugulyrics.org